మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 2 మార్చి 2025 పేజీలు 8

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో చిక్కుకున్న

# 8 మంది సిబ్బంది చనిపోయారు

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట పరిధిలోగల ఎస్ ఎల్‌బిసి టన్నల్‌లో చెక్కుకున్న ఎనిమిది మంది సిబ్బంది చనిపోయినట్లేనని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద శనివారం రెస్క్యూటీంతో చర్చలు జరిపిన అనంతరం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా 12 రిస్క్ టీం బృందాలతో గాలింపు సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని ఆధునిక టెక్నాలజీతో సర్చింగ్ చేయగా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించమని అన్నారు. నూటికి 99 శాతం ఇది నిజమని అన్నారు. నాలుగు ఫీట్ల లోతు బురదలో మృతదేహాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. మిగతా నాలుగు మృతదేహాలు యంత్రం కింద ఉన్నట్లు గుర్తించారుని, రేపటిలోగా యంత్రంతో కాకుండా నాలుగు మృతదేహాలను మనుషులతో రెస్కి టీం తో వెలికి తీస్తామన్నారు 24 గంటల్లో నాలుగు మృతదేహాలను బయటకు తీస్తామని మిగిలిన నాలుగు మృతదేహాలను 450 నుండి 550 టన్నుల బరువు ఉన్న మిషన్ ను విడిబా గాలుగా కటింగ్ చేసిన అనంతరం వెలికి తీసేందుకు రిస్క్ బృందాలు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రమాదంలో కనిపించకుండా పోయిన వారిని కనిపెట్టేందుకు ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా పని చేశామని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి ప్రమాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు. బిజెపి నాయకులు అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు మానే నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని, బాధ్యత కుటుంబాలకు అండగా నిలవాలని స్పష్టం చేశారు.

## పాఠశాలలకు మంజూరైన నిధులను వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ప్రాజెక్టు, పి.ఎం.శ్రీ ద్వారా జిల్లాల్లోని పాఠశాలలకు మంజూరైన నిధులను ఖర్చు చేసి వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు, పి.ఎం.శ్రీ ద్వారా మంజూరైన నిధుల వినియోగం,ఎస్.ఎస్.సి.పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం,తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్, పి.ఎం.శ్రీ ద్వారా 2024-25 సంవత్సరంకు పాఠశాల నిర్వహణ, పాఠశాలల భద్రత,అత్మ రక్షణ,యువ,పర్యావరణ క్లబ్ లు,నిర్మాణ పనులకు పనుల కోసం మంజూరైన నిధులను ఖర్చు చేసి వినియోగించాలని ఆమె ఆదేశించారు అదేవిధంగా ఎస్.ఎస్.సి పబ్లిక్

మిగతా 2లో

## దివ్యాంగులందరూ యూడిఐడి కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** దివ్యాంగులందరూ యూడిఐడి(యూనిక్ డిజేబుల్ ఐడి) కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం దివ్యాంగులకు యూనిక్ డిజేబుల్ ఐడి అంశంపై హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ.. దివ్యాంగులందరూ యూనిక్ డిజేబుల్ ఐడి కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీసేవ ద్వారా, లేదా వ్యక్తిగతంగా యు డి ఐ డి పోర్టల్ నుంచి దరఖాస్తు చేసుకొని, వైద్యుల స్లాట్ బుకింగ్ ద్వారా అసెస్మెంట్ చేయించుకుని వైకల్య శాతానికి సంబంధించిన డిజబులిటీ సర్టిఫికెట్ పొందవచ్చని చెప్పారు. యూడిఐడి ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ఇతర రాష్ట్రాల్లో చదువుకోవాలనుకునే వారికి ఇది ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నది అందరికీ యూ డి ఐ డి కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమాధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలకు మంజూరైన నిధులను వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షలు సంబంధించి విద్యార్థిని, విద్యార్థులను సన్నద్ధం చేసేలా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలన్నారు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని కోరారు. పాఠశాలల కిచెన్ షెడ్లు, పరిసరాలు పరిశుభ్రతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలంలో త్రాగు నీటి కొరత లేకుండా, టాయిలెట్స్ ఉపయోగం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.ఈ. ఓ ప్రవీణ్ కుమార్,కె.జి.బి.వి ఏ.ఎం. ఓ శ్రీనివాస్,పరీక్ష విభాగం అసిస్టెంట్ కమిషనర్ కరుణాకర్ పాల్గొన్నారు

## శక్తిపీఠం స్వామి శాంతానందకు డాక్టరేట్ ప్రదానం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట శక్తి పీఠం స్వామి శాంతా నంద కు అమెరికన్ మేనేజ్మెంట్ యూనివర్సిటీ శనివారం న్యూ ఢిల్లీలో డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చేస్తున్న సేవలను గుర్తించి స్వామీజీకి డాక్టరేట్ ప్రదానం చేశారు. దీంతో స్వామీజీ ఆధ్యాత్మిక సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత స్వామి శాంతా నంద మాట్లాడుతు ఈ గౌరవం తనకు కాదని ఈ ప్రాంతం ప్రజలు అనుసరిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చెందుతుందని అన్నారు. అంతేకాకుండా శక్తి పీఠం సేవలను ప్రజలకు అందించిన పీఠం సభ్యులకు దక్కుతుందని అన్నారు. అమెరికా లాంటి దేశం యూనివర్సిటీ తనను గుర్తించి ఆధ్యాత్మిక రంగంలో డాక్టరేట్ ప్రదానం చేయడం తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు. శక్తి పీఠం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింతగా ముందుకు సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం సభ్యులు ఆర్.రాము లు, ఎన్.మురళీధర్, వై.నారాయణరెడ్డి, డి.మధన్ మోహన్ రెడ్డి, సుధాకర్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ హెచ్ఎం బాలయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మణిగిల్ల మణెమ్మ మున్నూరు హెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పయ్యావుల కృష్ణ గంగన్న సంధ్యారాణి స్వర్ణలత అనిత మాసన్న రాకేష్ రెడ్డి శివకుమార్ పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వం చూపుతున్న గడ్డల విజయ్ కుమార్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధి వాడ్యాల గ్రామానికి చెందిన లిఅహ్మద్ హుసేన్ భార్య మరియు తిరుమని దాస్ సత్యమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గడ్డల విజయ్ కుమార్ పేద కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరి రూ.5,000/- చొప్పున 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లివాడ్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధారం మల్లయ్య,ఆకుల బురనుద్దీన్, సత్తార్, ఆకుల బాషు,అయిలు సాయిలుగౌడ్, జహీర్,గజ్జల బీమయ్య, నసీర్, ఖాజా, రషీద్, మాసమ్ బాబా,మంగలి రమేష్, మాదారం బస్వరాజ్, బీర్ల రాములు,పాలబూత్ తిరుపతయ్య, రహీం,గడ్డల సాయికుమార్, రామాచారి జహీర్,గోస్కె శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలి

### - సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్ ను కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం, హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు యూనిక్ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాలన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చుని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్ లను తయారు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డి. డబ్ల్యూ.ఓ. సునంద, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఎసి మహిళా విభాగం వనపర్తి జిల్లా కన్వీనరుగా స్వప్న యాదవ్



**మదనాపురం మేజర్ న్యూస్ :** బిసి పొలిటికల్ జెఎసి మహిళా విభాగం వనపర్తి జిల్లా కన్వీనరుగా మదనాపురం మండలం గోపన్ పేట గ్రామానికి చెందిన స్వప్న యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని నిర్వహించిన బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా సమావేశంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు వేసి, మహిళలను చైతన్యం చేసి బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని సూచించారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా ను సన్మానించిన జమ్మాపురం గ్రామస్తులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షులుగా మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన సయ్యద్ గూడూశాను నియమించినందుకు జమ్మాపురం గ్రామస్తులు రాష్ట్ర బి సి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాలా యుగంధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారిగా జమ్మపురం గ్రామానికి వచ్చినందుకు జమ్మాపురం గ్రామస్తులు సయ్యద్ గూడూశాను శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిని నాగరాజు, రాచూరి బీరయ్య, మహమ్మద్ లాల్ పాషా, లింగస్వామి, కొంకలి కురుమూర్తి, ప్రవీణ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 71 వ సారి రక్తదానం చేసిన ధ్యానం ప్రవీణ్

### - తండ్రి అడుగుజాడల్లో 3 వ సారి రక్తదానం చేసిన ధ్యానం గౌతమ్

### - మానవసేవయే -మాధవ సేవ మున్సిపల్ మాజీ చైర్మన్ వాకిటి శ్రీధర్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కొండూరు ప్రభాకర్ 9వ వర్ధంతి సందర్భంగా ధ్యానం ప్రవీణ్ 71 వ సారి యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి మరియు ప్రేమ్ నాథ్ రెడ్డి హాజరు అయ్యి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ధ్యానం ప్రవీణ్ కుటుంబాన్నికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి రక్తదానం మహాదానం. ప్రతిరోజు ఎంతోమంది గర్భిణి స్త్రీలు, తల సేమియా, దయాలసిస్,క్యాన్సర్ రకరకాల కారణాల వల్ల బ్లడ్ దొరకక చాలా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి నేపథ్యంలో లో ధ్యానం ప్రవీణ్ 71 వ సారి యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ధ్యానం ప్రవీణ్ మరియు కుమారుడు ధ్యానం గౌతమ్ ని ప్రత్యేకంగా అభినందించి ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,ప్రేమ్ నాథ్ రెడ్డి,యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్,రాయన్న, సురేష్ శెట్టి,ల్యాబ్ టెక్నీషియన్స్ రమేష్, కార్తీక్,లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కు ఆహ్వానం అందించిన శివ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జాతీయ యువజన, క్రీడా సర్వీసులు శాఖ నాగర్ కర్నూల్ జిల్లా మై భారత్, కల్వకుర్తి స్వామివివేకానంద సేవ బృం దం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న "యువ ఉత్సవ్" కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ హాజరు కావాలని ఆహ్వానం అందజేసినట్లు స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ శనివారం తెలిపారు, జిల్లాలో ఉన్న యువత లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమంలో భాగంగా చిత్రలేఖనం, కవిత్వం ,ఫోటోగ్రఫీ, నృత్యం, సంగీతం,ఉపన్యాస పోటీలు నిర్వహించి వారిని జాతీయ స్థాయిలో నిలబెట్టడానికి యువ ఉత్సవ్ ఒక వేదిక అని హుస్సేన్ నాయక్ కు వివరించారు. అనంతరం యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు . కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువజన అధికారి కోటా నాయక్, స్వామివివేకానంద సేవా బృందం ఆధ్యక్షుడు శివ కుమార్ ,సభ్యులు అనిల్ తదితరులు ఉన్నారు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - ఎంపీడీవో జయరాం నాయక్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** ఈనెల5వ, తేదీ నుండి 22వ, తేదీ వరకు జరిగే ఐపిఈ (తెలంగాణ ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్)-2025, మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి ఇన్స్పెక్షన్ ఆఫీసర్ గా మండల ఎంపీడీవో జయరాం నాయక్ నియమితులైన నేపథ్యంలో, శనివారం యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి,పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, దాదాపు 367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,ప్రిన్సిపాల్ మద్దిలేటికి సూచనలు చేశారు.

## అయ్యవారిపల్లిలో పర్యటించిన అధికారులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలోని అయ్యవారిపల్లి గ్రామపంచాయతీలో, పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన సందర్భంగా మహబూబ్నగర్ హౌసింగ్ కార్పొరేషన్, వైద్యం భాస్కర్ పి.డి, ఎండి పుష్పలత ,ఇన్చార్జి ఎంపీడీవో హరీష్‌రెడ్డి శనివారం పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల గురించి, మొత్తము 65 ఇండ్లు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. లబ్ధిదారుల కోసం హౌస్ నిర్మాణం ఎలా ఉండాలని దానిపైన బేస్మెంటు వాళ్లు, స్లాబ్ ల గురించి, విడతలవారీగా పేమెంట్ గురించి సిమెంటు సీకు, ఇసుక గురించి, 65 మంది లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అయ్యవారిపల్లి మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, సంధ్యా రాజేందర్ రెడ్డి, తుకారాం నాయక్, నవనీత ,రాజన్న , తదితరులు పాల్గొన్నారు.

# బీసీలంటే కాంగ్రెస్‌కు అంత చిన్న చూపా

### - బీసీల గొంతు అనుగదొక్కెందుకే కుట్ర - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పై భగ్గుమన్న బీసీ నేతలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** బీసీలంటే కాంగ్రెస్ కు అంత చిన్న చూపా అని, బీసీల గొంతు అనుగదొక్కెందుకే కుట్ర చేస్తున్నారని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకినమోని పెద్దయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీలో ఉండే బీసీ లందరినీ సస్పెండ్ చేసినట్లేనని అన్నారు, గతంలో పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎటువంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు. తీన్మార్ మల్లన్న ఒక బీసీ కావడంతోనే పార్టీ నుండి సస్పెండ్ చేసి అవమానపరిచారని పెద్దయ్య యాదవ్ పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీన్మార్ మల్లన్న చేసిన కృషి వేల కట్టలేనిదని ఆయన అన్నారు, తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం ఎటువంటి నష్టం లేదని అది కాంగ్రెస్ పార్టీకే నష్టం చేకూరుతుందన్నారు, అధికారంలోకి రావడానికి ఆయన గొంతుకను వాడుకొని ఇవాళ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీ కున్న చిత్తశుద్ధి విశ్వసనీయత తేటతెల్లమైందన్నారు, రాహుల్ గాంధీ ఆదేశాలను దిక్కరించి తెలంగాణలో పరిపాలన చేస్తున్నారని పెద్దయ్య యాదవ్ ఆరోపించారు, తీన్మార్ మల్లన్న గత కేసీఆర్ ప్రభుత్వా అవినీతిని అన్యాయాన్ని ఎత్తి చూపి ప్రజలకు వివరించి బిఆర్ఎస్ పార్టీని ఓడించాడని అదే తంతు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి కూడా జరుగుతుందన్నారు. తీన్మార్ మల్లన్న ను పార్టీ నుంచి సస్పెండ్ చేసి అవమానించిన కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు, బీసీలను విస్మరించిన పార్టీలకు బీసీల సత్తా ఏంటో భవిష్యత్తులో చూపిస్తామని పెద్దయ్య యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం చారకొండ మండల అధ్యక్షులు అంజయ్య గౌడ్, నాయకులు మధు కాంత్, నిరంజన్, వీరయ్య, శ్రీరాములు, రాము, లక్ష్మయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఫుట్ పాత్ షెడ్డులను స్థానికులకే కేటాయించాలి

### -పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాల ఎదురుగా చిరు వ్యాపారస్తుల కోసం నిర్మించిన ఫుట్ పాత్ షెడ్డులను స్థానికులకే కేటాయించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు, ఈ సందర్భంగా బాబీ దేవ్ మాట్లాడుతూ ఈనెల మూడో తేదీ దరఖాస్తుల చివరి తేదీ కాకుండా గడువు పెంచాలని బాబీ దేవ్ కోరారు, ఫుట్ పాత్ షెడ్డులను నిర్మించి మూడేళ్లు కావస్తుందని అప్పటి పాలకుల నిర్లక్ష్యం వలన వీధి వ్యాపారులకు కేటాయించలేకపోయారని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపుగా సంవత్సరంన్నర కావస్తున్నా వీధి వ్యాపారులకు షెడ్డులను అందించలేక పోయారని మండిపడ్డారు, హడావుడిగా షెడ్డుల పంపకానికి మున్సిపాలిటీ అధికారులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రెస్ నోట్ రిలీజ్ చేశారని, నోటీసులో ఎలాంటి నియమ నిబంధనలు తెలుపకుండా వ్యాపారులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు, వీధి వ్యాపారులకు నోటీసు వచ్చిన సంగతి కూడా తెలియదని, గడువు తేదీని మరికొన్ని రోజులు పొడిగించాలని ఆయన అన్నారు, 40 ఏళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు వ్యాపారాలు నడిపిన స్థానికులకే షెడ్డులను ఇవ్వాలన్నారు, పారదర్శకంగా కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మేంబర్ బృంగివివేకానంద, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ లక్ష్మీనరసింహ, నాయకులు సాయికుమార్, వాకిటి శ్రీకాంత్, అరవింద్ రెడ్డి, తౌడోజు అఖిల్, తదితరులు ఉన్నారు.

# యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చి యువతకు ఉపాధి కల్పించాలి

### - డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్



**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి యువతకు ఉపాధి కల్పించాలి యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని డివై ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి గోపుల మహేష్ ఒక ప్రకటనలో కోరారు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ ద్వారా నియామకాలు చేపడతామని నిరుద్యోగ భృతి 4000 అందిస్తామని అన్నారని ఇప్పటివరకు ఈ హామీ అమలు కాలేదని తెలిపారు నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల పదవీ విరమణ వయసు పెంచే ప్రతిపాదన చేస్తున్నది దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతుందని 10 సంవత్సరాల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారని వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయసును పెంచాలని ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - షిటీమ్ పోలీసులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో షి టీమ్ పోలీసులు శనివారం విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు మాట్లాడు తూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా విద్యార్థినీలను వేధిస్తే షి టీమ్ 87126 70398 కాల్ చేసి ధైర్యంగా తెలపాలని చెప్పారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి స్కూల్ కి వచ్చే పై సమయంలో ఎవరైనా వేధించిన, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు, ప్రిన్సిపల్ రాదా, ఉపాధ్యాయులు రవి కుమార్, సుజాత, మణికంఠ, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## సిద్ధార్థస్కూల్‌లో సైన్స్ ఫెయిర్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం సైన్స్ ఫెయిర్ తో విద్యార్థులు ఆకట్టుకున్నారు. మెట్రో, సోలార్ సిస్టం, చంద్రయాన్, గ్లోబల్ వార్మింగ్ ,గణిత శాస్త్రానికి సంబంధించిన, సైన్స్ ఆవిష్కరణలకు సంబంధించిన,చారిత్రక కట్టడాలైన తాజ్ మహల్,ఇండియన్ గేట్, ఎర్రకోట, చార్మినార్, భారతీయ మత సాంప్రదాయాలకు సంబంధించిన హిందూ,ముస్లిం,క్రిస్టియన్ పండగల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ రూపావతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్ బి పోటీలలో మిలీనియం విద్యార్థి ప్రతిభ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన మిలీనియం పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సాయి శ్రీ నిజ నేషనల్ స్పెల్ బి అకాడమిక్ వారు నిర్వహించిన జాతీయస్థాయి స్పెల్ బి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మార్చి 2 తేదీన ఆదివారం హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేణుధర్, కరస్పాండెంట్ కరుణాకర్, ఆంగ్ల ఉపాధ్యాయులు సునీల్, అనుష, విద్యార్థిని అభినందించి రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శనతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

## పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పల్క పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంఈఓ జీవన్ కుమార్ గవర్నమెంట్ హై స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గోపాల్, విచ్చేశారు. పాఠశాలలో 25 మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. జిల్లా విద్యాధికారిగా కల్పన, మండల విద్యాధికారిగా శ్రీవాణి, హెచ్ఎంగా దీక్ష తమ విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రమీల, ఉపాధ్యాయులు బిల్ ఖిస్, తిరుపతయ్య గౌడ్, కల్పన, శేఖర్ ముదిరాజ్, జగన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌తో ఆకట్టుకున్న గ్రామర్ స్కూల్ విద్యార్థులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రం లోని గ్రామ ర్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శని వారం నిర్వహిం చిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శన ఆకటు కుంది. నోబుల్ ప్రైజ్ గ్రహీత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అడ్డాకుల ఎంఈఓ కురుమూర్తి, పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ చారిలు సైన్స్ స్పేర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. వివిధ సైన్స్ ప్రదర్శనలు ద్వారా విద్యార్థులు వారి సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కురుమూర్తి, పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ చారీలు మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిం చడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని గ్రామస్తులు, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయత పైన ఎన్టీఆర్ విద్యార్థుల విశ్లేషణ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ – పీజీ అటానమస్ కళాశాలలో శనివారం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారతీయ వారసత్వం మరియు సంస్కృతికి సంబంధించి సాంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయతపై లైఫ్ సైన్సెస్ విద్యార్థినిలే వక్తలుగా ప్రసంగిస్తూ శాస్త్రీయ కారణాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ అమీనా ముంతాజ్ జహాన్ సమక్షంలో పూజా కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ ఒకరికొకరు అరచేతులను జోడిస్తూ నమస్కారం చెప్పే సాంప్రదాయం, కాళీ రెండవ వేలుకు మెట్టెలు ధరించడం, రాగి మానవ శరీరానికి చాలా ఉపయోగకరమైన లోహం నదిలో నాణ్యాలు విసరడం ఒక మార్గం, నుదుటిపై రెండు కన్నుబొమ్మల మధ్య కుంకుమ లో మెర్క్యూరీ ఉంటుంది .ఏకాగ్రతను నియంత్రిస్తుంది, గుడిలోకి వెళ్లే ముందు గంటను ఎందుకు మోగించాలి వంటి వాటిపై శాస్త్రీయ కారణాలను తెలిపారు. నజీమా మాట్లాడుతూ ,ఉత్తరం వైపు తలపెట్టి ఎందుకు నిద్రించకూడదు, చెవులను ఎందుకు కుట్టించుకుంటారు, తినేముందు ప్రారంభంలో మాసాలతో, చివరలో తీపితో ఎందుకు ముగిస్తారు, చేతులు పాదాలకు మెహందీ ఎందుకు అప్లై చేస్తారు, కూర్చునే ఎందుకు తినాలనే వాటిపై శాస్త్రీయ కారణాలను తెలిపింది. అనంతరం గాయత్రి మాట్లాడుతూ సూర్య నమస్కారాలు ఎందుకు చేయాలి? బ్రాహ్మణుల తలపై పిలక జుట్టు లాగా ఎందుకు ఉంటుంది, ఉపవాసం ఎందుకు ఉంటాం, పాదాలకు తాకి మొక్కడం వెనుక శాస్త్రీయ రహస్యాలను చెప్పారు. మహేశ్వరి మాట్లాడుతూ ,వివాహిత స్త్రీలు సింధూరం ను ఎందుకు ధరిస్తారు, రావి చెట్టు, తులసి మొక్కను ఎందుకు ఆరాధిస్తాము, గాజులు ఎందుకు ధరిస్తారు వీటికి గల శాస్త్రీయ కారణాలను తెలిపింది. మనీషా మాట్లాడుతూ ,దేవాలయాలను ఎందుకు దర్శించాలి, బియ్యపు పిండితో ముగ్గు వేయడం వంటి వాటిపై శాస్త్రీయతను తెలిపింది. రేవతి మాట్లాడుతూ అరటి ఆకులో భోజనం, నిలబడి నీరు త్రాగకపోవడం వంటి వాటిని వివరించింది. అనంతరం శిరీష మాట్లాడుతూ ,పసుపు ఎందుకు రాసుకుంటారు, ఇంటి ముందుపేడ నీళ్లు ఎందుకు చల్లుతారు వంటి వాటిపై శాస్త్రీయ కారణాలను తెలిపింది. చివరిగా షబానా మాట్లాడుతూ ,వజు చేయడం, నమాజ్ చేయడం, మిస్ వాక్కుతో పళ్ళను ఎందుకు శుభ్రం చేయాలి, హిజామా కప్ తెరపి వంటి వాటి వెనుక దాగి ఉన్న శాస్త్రీయ కారణాలను తెలేపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ మాట్లాడుతూ ,రామన్ ఎఫెక్ట్ పేరుతో 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ తన పరిశోధనలను ప్రతిపాదించారు .ఆరోజును గుర్తు చేసుకుంటూ దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి అదే ఫిబ్రవరి 28న వైజ్ఞానిక దినంగా జరుపుకుంటున్నాం అదే స్ఫూర్తిని జంతుశాస్త్ర విభాగానికి చెందిన లైఫ్ సైన్సెస్ విద్యార్థులు మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను చాలా చక్కగా వివరించడం జరిగిందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో లో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రీదేవి, పీజి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్, జంతు శాస్త్ర అధ్యాపకులైన నసీం భాను, బి శ్రీలత, వెంకటరమణమూర్తి, మల్లేష్ పాల్గొన్నారు.

## జిల్లాల్లో ఏళ్ల సంస్థలుగా పేరుకుపోయిన సమస్యలను పరిశీలించాలని
## ఆయా అధికారులకు వినతిపత్రం అందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో గల పలు సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ కి, విద్యుత్ శాఖ ఎస్ఈ, భారతీయ సంచార నిగం లిమిటెడ్ డివిజనల్ ఇంజనీయర్ కి మరియు రహదారులు భవనాల శాఖ ఎస్ఇ లను కలిసి, వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎస్.రామచంద్ర రెడ్డి. ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో అతి పెద్దదైన ఐజ మండల కేంద్రంలో గద్వాల, కర్నూలు రాయచూరు వెళ్లే రహదారుల్లో బస్‌స్టాఫ్‌లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, రాయచూరు చౌరస్తాలో మినీ ప్రయాణ ప్రాంగణములను నిర్మించాలని, దుర్గా నగర్ లో ఆరోగ్య కేంద్రం కేంద్రం, పాత బస్టాండ్ లో నాలుగు రోడ్ల కూడలి మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర నిర్మించాలని అన్నారు. అంతేకాక అయిజ మండల పట్టణ జనాభా అందాజా 1,2,000 వేలు ఓటర్ల సంఖ్య 70 వేలు కలదని, అయిజ బస్టాండ్ నుండి తెలంగాణ, ఆంధ్ర మరియు కర్ణాటక మూడు రాష్ట్రాలకు సంబంధించిన బస్సులు వచ్చి వెళతాయని, ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, అయిజ మండల కేంద్రంలో ఉన్న బస్ స్టాప్ లు 15 ప్లాట్ ఫామ్ లతో, నూతన ఇంటిగ్రేడ్ బస్టాండ్ గా నిర్మించి, బస్ డిపో ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అయిజ పట్టణ రహదారి అయిన గద్వాల్ రోడ్ లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నుండి సుమారు రెండు కిలోమీటర్లు ఉన్నటువంటి కర్నూలు, రాయచూరు ప్రధాన కూడలి వరకు సెంట్రల్ లైటింగ్ విత్ డివైడర్ ను నిర్మించింది. దీనివల్ల గతంలో ఉన్న చిన్న విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. రోడ్డు వెంట ఉన్న చిన్న చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని అన్నారు. అంతేకాక అయిజ పట్టణంలో గల రహదారుల వెంట నిరుపయోగంగా ఉన్న బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ స్తంభాలను తొలగించాలని, ఈ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నందున వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని వీటిని ప్రక్షాళన చేయాలని సంబంధిత కోరారు. అయిజ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి తహసీల్దార్ ఆఫీస్ మీదుగా ఉత్తనూర్ చౌరస్తా వరకు సుమారు ఒక కిలోమీటర్ డబల్ రోడ్డు మంజూరు చేయాలన్నారు. పట్టణ కేంద్రంలో పెద్దవాగు బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా వాల్మీకి గుడి దగ్గర ఉన్న ఒంపులను తొలగించి, ప్రధాన రహదారిని నియమించుటకు చర్యలు తీసుకోవాలని, అయిజ పాత బస్టాండ్ నుండి ఏక్లాస్ పురం వెళ్లే రహదారి ధ్వంసం అయినందున మార్కెట్ యార్డ్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎకబోటే, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, మండలం బీజేపీ అధ్యక్షులు గోపాల కృష్ణ, నర్సింహాయ్య శెట్టి, తదితరులు పాలుగోన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్చార్జి డిఎస్పి ఎన్ బుచ్చయ్య



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని డిఎస్పీలు నల్ల పు లింగయ్య, ఎన్ బుచ్చ య్య లు పిలుపు నిచ్చా రు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో తెలంగాణ యాంటీ నార్కో ట్రిక్స్ బ్యూరో డి ఎస్పి. ఎన్ బుచ్చయ్య, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యాంటీ నర్కో ట్రిక్స్ బ్యూరో ఉమ్మడి మహబూ బ్నగర్ జిల్లా ఇన్చార్జ్ డిఎస్పి ఎన్ బుచ్చయ్య మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుందని తెలిపారు. డ్రగ్స్ మహమ్మా రిని ప్రారంభ దశలోనే గుర్తించి వాటిని నివారించాలని, డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసా గిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాల న్నారు. మన పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తు న్నారని తెలిస్తే సామాజిక బాధ్యతగా పోలీసు అధికా రులకు సమాచారం ఇవ్వాల్సి న అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే ఎలాంటి ప్రభావాలు చూపుతాయి వాటి వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతాయని పిపిటి ద్వారా విద్యార్థులకు అవగా హన కల్పించారు.ఈ కార్య క్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థు లు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విష యం గమనించాలని పేర్కొ న్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయ న సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియ జేసిన వారి వివరాలు గోప్యం గా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ . 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని తెలి పారు. డ్రగ్స్, గంజాయి, కోకె న్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని డీఎస్పీ తెలిపారు. అనంతరం యాం టీ డ్రగ్స్ కి సంబంధించిన అవగాహన వాల్ పోస్టర్సు ఆవిష్కరించి, విద్యార్థులు, లెక్చరర్స్ తో ప్రతిజ్ఞ చేయించ దం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ లు వెంకటేశ్వ ర్లు, సునిత, ఎక్సైజ్ ఎస్సైలు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రతిభా హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని ప్రతిభా హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టీ. హనుమంత రెడ్డి సార్, సర్ సి. వి. రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్ సి. వి. రామన్ సైన్స్ కు చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. లిఐఐటీలో ప్రతిభా సాధించిన విద్యార్థులందరికీ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందించారు. సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. చిన్నారులు ఎంతో శ్రద్ధతో సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను వివరిస్తూ అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులకు ఆటలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయటం జరిగింది.

## విద్యార్థుల మానసిక వికాసానికి సైన్స్



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొందించడంతో కొత్త కొత్త ఆవిష్కరణలు జరుతుతాయని, పిల్లల్లో మనో వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని హెచ్ఎం కురుమయ్య అన్నారు. గంగారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విజేతలుగా ఇచ్చిన అల్లీపూర్ విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. హెచ్ఎం కురుమయ్య మాట్లాడుతూ విద్యార్థులు సొంతంగా తయారు చేసిన పలు ప్రాజెక్టువర్క్స్,వాటి పనితీరు భవిష్యత్తులో వారికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఏడవ తరగతి చదువుతున్న పూజ టార్పలిన్ ఫార్మర్ కిట్ తయారుచేసి మొదటి బహుమతి పొందగా, కావ్య శ్రీ ధూమ పానం ఆరోగ్యానికి హానికరం అంశంపై తయారుచేసిన ప్రాజెక్టులో ద్వితీయ బహుమతి సాధించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు జహంగీర్ రాజ్యలక్ష్మి రాధాకృష్ణ విద్యావతి మహేశ్వరి పిఏసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, డైరెక్టర్ వెంకటస్వామి అభినందించారు.

## క్రాంతి విద్యాలయములో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని క్రాంతి విద్యాలయంలో సైన్స్ ఫెయిర్ మరియు తల్లితండ్రుల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వివిధ ప్రయోగాలు, నమూనాలు విభిన్న రీతిలో తయారుచేసి ప్రదర్శించారు. అనంతరం తల్లిదండ్రుల గొప్పతనాన్ని వివరించి విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్లే గ్రౌండ్ పాఠశాలలో స్వయం నంవరిపాలన దినోత్సవం ఘనంగా జరుపకోవడం జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలలో ఒకరోజు విధులు నిర్వహించి ఎంతో సంతోషం పొందారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు జి.చంద్రశేఖర్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వనజ, వెను గోపాల్, రాము, రజిని పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మాగనూర్ మేజర్ న్యూస్** గత నెల జనవరి 7న హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ ఎంపికలో మండల కేంద్రానికి చెందిన పసుల నర్సిములు, పసుల మహాదేవమ్మ కూతురు శ్రావణి, దండు ఓబయ్య ,దండు వెంకటమ్మ కూతురు అఖిల పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం సమాచారమిచ్చినట్లు ఓబయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాలికలు ఈనెల 1నుండి 3 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొంటున్నారని తల్లిదండ్రులు ఓబయ్య, నరసింహులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. మా కూతుర్లు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనుటకు సహకారం అందిస్తున్న విశ్రాంత పీఈటి బి.గోపాలముకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటున్న బాలికలు మాట్లాడుతూ జాతీయ షూటింగ్ బాల్ క్రీడల్లో రాణించి మాగనూరు మండల కేంద్రానికి పేరు తీసుకొస్తామని వారు తెలిపారు.

## శ్రీ హంసవాహిని పాఠశాలలో ఎన్నికల ప్రక్రియ పై అవగాహన కార్యక్రమం





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించగా పదవ తరగతికి చెందిన అక్షయ, దీపిక, నితిన్, శిరీష లు పోటీ చేశారు. 6నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఓటు హక్కును కల్పించి ఓటు వేయించారు. అంతకుముందు పోటీలో నిలిచిన అభ్యర్థులు తరగతుల వారిగా ప్రచారం నిర్వహించి వారి కేటాయించిన గుర్తులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి చేసి విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. ఓటు అనేది ప్రతి ఒక్కరి వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. నిష్పక్షపాతంగా, నిజాయితీగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీలో నిలబడ్డ అభ్యర్థులు నచ్చకపోతే నోటాకు ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల ప్రక్రియ జరిగే విధానాన్ని వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, అమల, తిరుపతి, షమీనా, విజయ, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తహసిల్దార్ కె,ఎల్లన్న జన్మదిన వేడుకలు





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్,** మండల కేంద్రంలో మండల తహసిల్దార్ కె, ఎల్లన్న జన్మదిన వేడుకలను శనివారం సీనియర్ అసిస్టెంట్ క్రాంతి గౌడ్ మండల గిర్దవర్ తిరుపతయ్య అడ్డకుల గిర్దవర్ శశి కిరణ్, సర్వేయర్ నరేందర్, కార్యాలయ సిబ్బంది సమక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె ఎల్లన్న 59వ, జన్మదిన వేడుకల కేకు ను కట్ చేసి తినిపించారు తహసిల్దార్ కు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు, తహసిల్దార్ ఎల్లన్న ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో దేవుడు ఆయురారోగ్యాలతో పాటు నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో జరుపు కోవాలని ఆకాంక్షించారు జన్మదిన వేడుకలలో జూనియర్ అసిస్టెంట్లు వనిత, నర్మద, బాలయ్య, విష్ణు, రికార్డ్ అసిస్టెంట్ లు దేశన్న రాములు చెన్నమ్మ వీఆర్ఏలు కుమారస్వామి మాసన్న కురుమన్న, పాష తదితరులు పాల్గొన్నారు

## పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ఆర్జీదారులకు అవగాహన సదస్సును జయప్రదం చేయండి

### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పాలమూరు పార్లమెంటు పరిధిలోని కేంద్ర ప్రభుత్వ పథకమైన విశ్వకర్మ కౌశల్ యోజన లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలనుకున్న పాడి పశు అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఈ నెల 5 తారీఖున బుధవారం నాడు ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ లోని జిల్లా పరిషత్ హాల్లో అవగాహన సదస్సు జరుగుతుంది. ఇట్టి సదస్సుకు ముఖ్యఅతిథిగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ పాల్గొంటారు ఇతర సంబంధిత అధికారుల సలహాలు సూచనలు ఉంటాయి. కావున పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం కింద దరఖాస్తుదారులు పెట్టుకున్న వారు ఇతరేతర కేంద్ర ప్రభుత్వ పథకాలు పశు-పాడి గొర్రెలు మేకల కులవృత్తుల పథకా ల ద్వారా లబ్ధి పొందాల నుకుంటున్న దరఖాస్తు చేసుకోవాలను కుంటున్న వారందరూ కూడా పాల్గొని సదస్సు- ను జయప్రదం చేయాలని రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## నేడు రేపు కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలు

### - పాల్గొంటున్న 33 జిల్లాల ప్రతినిధులు , మతోన్మాదం పై సెమినార్

**పాలమూరు మేజర్ న్యూస్:** కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) రాష్ట్రస్థాయి సమావేశాలు నేడు, రేపు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి. మహబూబ్నగర్ పట్టణం, లక్ష్మీ నగర్ కాలనీ అరుంధతి భవనంలో కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించబోతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు ఎం కురుమయ్య తెలిపారు. మొదటిరోజు సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు రాష్ట్ర స్థాయి నాయకులు అన్ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి 11ఏండ్ల పాలనలో దళితుల జీవితాలు, కుల వివక్షత, దళితులపై దాడులు, కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో దళితులకు జరిగిన అన్యాయం, భారత రాజ్యాంగ చట్టాలు పరిరక్షణ, దళితులకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకో నున్నామని ఆ సంఘ నాయకులు తెలిపారు.ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించి అంబేద్కర్ జన జాతరలను కుల వివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావటానికి సమావేశం వేదిక కానున్నాయని వారు తెలిపారు. నేడు ఉదయం 10:30 తలకు జరిగే రాష్ట్రస్థాయి సెమినార్లో యువకులు,విద్యార్థులు, విద్యావంతులు వివిధ ప్రజాసంఘాల నాయకులు మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జక్లేర్‌లో చలివేంద్రం ప్రారంభం



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిదిలోని జక్లేర్ గ్రామంలో హైవే సమీపంలో నీరటి రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారుడు నీరటి ఓం ప్రకాష్ శనివారం రోజు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైనందున బాటసారులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరేశ్వర్ రెడ్డి, లక్ష్మీనరసింహ, వెంకటేష్ గౌడ్, నర్సిములు, డా.రషీద్, శేఖరయ్య, బాలు, కేశవ్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు కవలి బాలస్వామి నాయుడు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయాలని పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కవలి బాలస్వామి నాయుడు పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు కవలి బాలస్వామి నాయుడు పిలుపునిచ్చారు రాష్ట్రంలోనే ఒకే రోజు 1000 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న సందర్భంగా పెద్దమందడి మండల ప్రజలు పార్టీ నేతలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు ఎమ్మెల్యే మేఘా రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను బహిరంగ సభను జయప్రదం చేయాలని కావలి బాలస్వామి నాయుడు పేర్కొన్నారు

## సయ్యద్ సుల్తాన్103వ గందోత్సవాన్ని విజయవంతం చేయాలి

**లింగాల, మేజర్ న్యూస్:** ఈనెల మూడవ తేదీన సోమవారం నాడు హైదరాబాద్ లోని బోయగూడ కమాన్ ఆగాపుర లో జరిగే హజ్రత్ ఖాజా సయ్యద్ సుల్తాన్ అలీషా గందోత్సవాన్ని విజయవంతం చేయాలని సయ్యద్ నిజాముద్దీన్ హరోని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గందోత్సవం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతుందని లింగాల మండలం తోపాటు వివిధ గ్రామాల నుంచి హాజరయ్యే వారు గందోత్సవాన్ని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు గోనయో ఫౌండేషన్ సాయం

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాయపల్లి గ్రామం గోనయో,ఫౌండేషన్ ఫౌండర్ వడ్ల ప్రశాంత్ చారి,జడ్చర్ల నియోజకవర్గంలోనీ అన్ని మండలాలకు పదవ తరగతి నిరుపేద విద్యార్థులకు లక్ష్యంగా 1000 ప్యాడ్స్ 1000 పెన్నులు సోమవారం అందిస్తామన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కాలనీకి చెందిన కొంకలి మల్లయ్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయల అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయల పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న నాయకులు బాలయ్య కేతపల్లి వెంకటయ్య శ్రీరాములు తెలుగు బాలయ్య కొంకలి మల్లేష్ బైండ్ల భాస్కర్ కావేల రాములు కొంకలి వెంకటేష్ మీడియా కోఆర్డినేటర్ మునిగేళ్ల ప్రవీణ్ కుమార్ ఉన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కర్రోళ్ల స్వప్న భాస్కర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కాలనీకి చెందిన కొంకలి మల్లయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గుండ్రాజ రాజేష్ గౌడ్ శరత్ బాబు వినోద్ శివ తదితరులున్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్.** నాన్ చెరువు తాండ గ్రామ పంచాయతీలోని యారోన్ పల్లి తండాకి చెందిన మూడవత్ రాహుల్ నాయక్(25) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన మిడ్జిల్ వ్యాపార సంఘం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో బోర్ మెకానిక్ షాప్ నడుపుతున్నా మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య శుక్రవారం బైక్ పై నుండి ప్రమాదవశాత్తూ క్రింద పడి మరణించాడు . విషయం తెలుసుకున్న మిడ్జిల్ వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు ,అధ్యక్షులు ,సంఘ సభ్యులతో కలిసి మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుడు వ్యాపార సంఘ సభ్యుడిగా ఉన్నందున్న రూ.5,000/- -రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లి మిడ్జిల్ వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు ,బాల్ రెడ్డి ,గంజి శేఖర్, అధ్యక్షులు గంజి కృష్ణ ,ఉపాధ్యక్షుడు టైలర్ నరసింహ ,శ్రీనివాసులు, బాల నారాయణ ,యండి .నిరంజన్ ,శ్రీనివాసులు మామిడిమాడ, ఎదుల కృష్ణ గౌడ్ ,శంకర్ , గంజి వెంకటేష్ ,లక్ష్మణ్ ,కైలాష్ సంఘ సభ్యులతో,మరియు కుటుంబ సభ్యులు మసిగుండ్లపల్లి గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



**నవాబుపేట్ మేనేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన బండారి శేఖర్(40)అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన బండారి శేఖర్ అనే వ్యక్తికి గత 13సంవత్సరాల క్రితం మక్తపల్లి గ్రామానికి చెందిన చంద్రకళతో వివాహం జరిగింది.గత సం.2024 డిసెంబర్5వ,తేదీన భార్య భర్తల మధ్య మనస్పర్ధల కారణంగా భార్య చంద్రకళ పుట్టినిల్లు మక్తపల్లి గ్రామానికి వెళ్ళింది.అందుకు శేఖర్ మానసికంగా బాధపడుతూ గత నెల24వ,తేదీన శేఖర్ తన భార్యను చంద్రకళను తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు,శేఖర్ ఆచూకీ లభించిన కారణంగా తల్లి యాదమ్మ తన కొడుకును వెతికి పెట్టమని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## తల్లిదండ్రుల పాదపూజ ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులు దేవునితో సమానం




**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలో క్రాంతి విద్యాలయంలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రులు గౌరవించడం పూజించడం వారి యొక్క గొప్పతనం గురించితెలుసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## వెంకటాపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహణ



**ఐజ మేజర్‌న్యూస్:** వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ లో భాగంగా శనివారం రోజున గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఇట్టి సభకు సామాజిక తనిఖీ ఎస్ఆర్పి బాలు నాయక్ డిఆర్‌పి శివశంకర్ పంచాయతీ సెక్రెటరీ స్వాతి ఫీల్డ్ అసిస్టెంట్ దేవదాసు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు అని వారు మాట్లాడుతూ ఈ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతకులు లేకుండా పనులు కొనసాగించాలని మనము ఎక్కడైతే అత్యవసరకు అక్కడ ముందుగా చేయాలని మిగతా చోట కూడా పనులను కృతజ్ఞతలు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.

## పదవి విరమణ పొందిన సేవలు గుర్తుంటాయి

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పదవి విరమణ పొందినా వారి సేవలు గుర్తుంటాయనీ నారాయణ పేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు.శనివారం పోలీస్ అధికారి కతలప్ప పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కతలప్ప దంపతులను ఎస్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పి.యోగేష్ గౌతం మాట్లాడుతుసమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని అన్నారు. మిగతా జీవితకాలం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో కథలప భార్య చంద్రకళ, కొడుకులు ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ కుమార్, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్‌ను, పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. శనివారం తెల్లవారుజామున, మండల పరిధిలోని కారూర్ గ్రామం నుండి కారకొండ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా దుందుభి వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తున్న, కారూర్ గ్రామానికి చెందిన నరసింహ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

## - కాంతులతో ముస్తాబైన మసీదులు




**మహబూబ్‌నగర్ టౌన్ మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైంది రంజాన్ మాసం. ఈ నెలలో ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయిన వరకూ ఉపవాసం ఉండి.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. రోజా ముగిసిన తర్వాత ఈదుల్ ఫితర్ జరుపుకుంటారు. రంజాన్ పండుగ వెనుక మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం రంజాన్. నెలవంక కనిపించిన తర్వాత నుంచి ఉపవాస దీక్షలు చేపడతారు. ఇస్లాం క్యాలెండర్‌లోని 9వ నెల రంజాన్. ఈ నెలలో ముస్లిం సోదరులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉపవాసం (రోజా) ఉంటారు. శాంతి, మార్గదర్శకత్వం కోసం ప్రార్థించడం, రంజాన్ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. దానధర్మాలు చేస్తారు. పండుగ అనేది ఓ మతానికి, కులానికి సంబంధించిందైనా దాని వెనుక అద్భుత సందేశం ఉంటుంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెబుతారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం. ఏదేమైనప్పటికీ, ఇస్లామిక్ క్యాలెండర్ చంద్రుడి కాలచక్రంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఉపవాస తేదీ సంవత్సరానికి మారుతుంది. ప్రారంభ, ముగింపు తేదీ నెలవంక దర్శనంపై ఆధారపడి ఉంటుంది.

# ఎల్‌ఆర్‌ఎస్‌లో 20 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోండి

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్

**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఎల్‌ఆర్‌ఎస్‌లో 20 శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ లే అవుట్లలో ఉన్న ప్లాట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో మీసేవ ద్వారా స్వీకరించిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించుకొనుటకు ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని కమిషనర్ తెలిపారు, కల్వకుర్తి పురపాలక సంఘ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు ఇదివరకే ఫీజు చెల్లించమని ఫీ ఇంటిమేషన్ నోటీసు ద్వారా సమాచారం అందుకున్న వారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్ డెస్క్ నందు ప్రస్తుత ఫీజు 25 శాతం రాయితీ తెలుసుకొని చెల్లించాలన్నారు, ఈ అవకాశం మార్చి 31 తో ముగుస్తుందని ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# రాయతీ పై పంట రుణాల పరిమితిని పెంచిన కేంద్రం ప్రభుత్వం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రస్తుతం రాయితి పై ఇస్తున్న పంట రుణాల పరిమితిని 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. ఈ రోజు ప్రధాన మంత్రి గారు రైతులతో నిర్వహించిన %జవసఅశీ ఎశీఅటవతీవఅఎవ% లో మార్టిగేజ్ లేకుండా బ్యాంకులు ఇచ్చే పంట రుణాల పరిమితిని కూడా వచ్చే అర్థిక సంవత్సరం నుండి లక్ష అరవై వేల నుండి రెండు లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటిం చారు. హన్వాడ మండలం టంకర రైతు వేదికలో జరిగిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ , జిల్లా పశు సంవర్ధక అధికారి మధుసూధన్ గౌడ్ , నబర్డ్ బ్యాంకు ప్రధాన కార్యదర్శి కాల్వ భాస్కర్ , మండల స్థాయి వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ అధికారులు, బ్యాంకు మేనేజర్లు, రైతులు పాల్గొన్నారు

# ఆర్అండ్‌బి పనులకు కాంట్రాక్టర్ల కొరత

## - పలుమార్లు టెండర్లు వేసిన ఒక్కరుకూడా ముందుకు రావడంలేదు - అధ్వనంగా మారినా గ్రామీణ రోడ్లు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన రోడ్లు , వంతెనలు ఇతర మరమ్మత్తుల పనుల కు ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు . ఇప్పటివరకు ఆరేడు టెండర్ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఒక కాంట్రాక్టర్ కూడా ఈ టెండర్లలో పాల్గొనడం లేదు. ఎప్పటికప్పు డు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు జంకుతున్నారంటున్నారు ఆర్ అండ్ బీ , పంచాయతీరాజ్ శాఖల్లో కొన్ని కోట్లకు పైగా వివిధ రకాల పనులు చేపట్టాల్సి ఉంది. గతంలో చేసిన పనులకే బిల్లులు రాలేదని, ఈ పనులు ఎలా తీసుకోవాలని పలువురు అంటున్నారు. ఈ పనులు వేసవి కాలంలోగానే పూర్తి కావాల్సి ఉండడంతో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు ఎలాగైనా ఈ పనులను పూర్తి చేసేందుకు తంటాలు పడుతున్నారు. గుత్తేదారులు ముందుకు రాక పోవడంతో ఏకంగా ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లాంటి ఉన్నత స్థాయి అధికారులను సైతం రంగంలోకి దింపి వారి చేత కూడా కాంట్రాక్టర్లకు ను సముదాయించే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో ఈ పనుల కోసం మొదటి దఫా టెండర్లు పిలవగా ఒక్క కాంట్రాక్టర్ కూడా టెండర్ దాఖలు చేయలేదు కొన్ని పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇప్పటివరకు అగ్రిమెంట్ చేసుకోకుండా జాప్యం చేస్తున్నారు. అధికారులు ఒత్తిడి తేవడంతో తమ వద్ద ఈఎండీ కట్టేందుకు డబ్బులు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు ఇలాగే కొనసాగితే రోడ్లు, వంతెనలు మరింత అధ్వానంగా మారే పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు . ఇప్పటికైనా అధికారులు పాలకులు ప్రజల ప్రాణాలతో చెలగడ్డ వాడకుండా గ్రామాలలోని రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టాలని అంటున్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో మంత్రుల సమీక్ష సమావేశం

## - పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి




**అచ్చంపేట మేజర్ న్యూస్** : అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం దోమల పెంట సమీపంలో గల ఎస్ఎల్బీసీ టన్నల్ వద్ద శనివారం సహాయక బృందాల ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ దాదాపు టన్నల్ కూలి ఎనిమిది రోజులు కావస్తుందని వాటర్ బురద లో చిక్కుకొని ఉన్న ఎనిమిది మంది బ్రతికి ఉండడం సాధ్యం కాదని ఒక డాక్టర్‌గా నేను చెబుతున్నానని అన్నారు. పైన లోపలి సైడ్ పనిచేసే వారు మాత్రం వెళ్తున్నారని సైడ్లకు ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారని (42 మంది) కార్మికులు క్షేమంగా బయటికి వచ్చారని అన్నారు. దాదాపు ఈరోజు శనివారం సాయంత్రానికి పూర్తి కావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారని, టన్నల్లో చిక్కుకున్న బాధిత కుటుంబాలు గత ఆరు రోజులుగా ఇక్కడే ఉన్నారని వారికి టన్నాల్ లో చుట్టుకున్న ఎనిమిది మందికి ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారిని అన్ని విధాల కాంట్రాక్టర్ ఏజెన్సీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# బాధితునికి ఎల్‌వోసీని అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని గుర్లపల్లి గ్రామానికి చెందిన శంకరమ్మ భర్త హన్మంతు కి వైద్య ఖర్చులు,ఆపరేషన్ నిమిత్తం రు “170 000 ఒక లక్ష డెబ్బై వేలు ల ఎల్ వోసీని బాధితుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సామాన్య ప్రజలకు అత్యంత మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గోలపల్లి నారాయణ, కున్ని నగేందర్, కల్లూరి గోవర్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**